ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మున్నూరు కాపు కార్పొరేషన్ నిధుల కోసం ఉద్యమ బాట...

## గ్రామస్థాయిలో కులగనననను చేపడతాం.. స్పష్టం చేసిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలు...

### ఉమ్మడి జిల్లాలకు ఇన్చార్జిల నియామకం... వివరాలు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లెపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్)..



ప్రజావినికిడి, (హైదరాబాద్): సెప్టెంబర్ 16:
మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ చేసిన పోరాట ఫలితంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ను ప్రభుత్వం ప్రకటించటం,దానికి తోడుగా అపెక్స్ కమిటీ ప్రభుత్వ తరఫున మున్నూరు కాపు కార్పొరేషన్ కి 50 కోట్ల రూపాయలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని,కానీ తెలంగాణ జనాభాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులకు ఈ చిన్న బడ్జెట్ దేనికి సరిపోదని,కనీసం కార్పొరేషన్ కి మూడు వేల కోట్లైన కేటాయించాలని, కోకాపేట టవర్ కి సుమారు 200 కోట్లు ప్రకటించేంతవరకు మున్నూరు కాపులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ బాట నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని మున్నూరు కాపు సంగం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లెపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్) ప్రకటించారు.హైదర్ గూడా లోని జె.వి.ఆర్ కార్యాలయంలో మున్నూరు కాపు సంఘంతెలంగాణ రాష్ట్రం ముఖ్యనేతల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఆర్ వి మహేందర్ తో కలిసి మున్నూరు కాపు సంగం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లెపల్లి వెంకటేశ్వరరావు (జేవిఆర్) మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల నుంచి మున్నూరు కాపుల కుల గణన చేపడతామని, అందుకోసం ఉమ్మడి రాష్ట్రాలకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలను ఇన్చార్జిలుగా నియమించామని జె.వి.ఆర్ వెల్లడించారు.గ్రామ, గ్రామాన ఇన్చార్జిలు పర్యటించి మున్నూరు కాపుల జనాభా లెక్కలను చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇప్పటివరకు చెప్పేటటువంటి మున్నూరు కాపు జనాభా లెక్కలన్నీ తప్పుడు తడకలేనని, వాస్తవంగా ఉన్న మున్నూరు కాపుల జనాభాను కొందరు కావాలని తక్కువగా చూపిస్తున్నారని జేవియర్ ధ్వజమెత్తారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపులకు జనాభా ప్రకారం అవకాశం ఇవ్వాలని,లేనట్లయితే తీవ్ర పరిణామాలు తప్పవని కొండా దేవయ్య జెవిఆర్ ఆర్ వి మహేందర్ హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో తగ్గించిన రిజర్వేషన్ల శాతాన్ని యధావిధిగా పెంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాహుల్ గాంధీ సమక్షంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ను బీసీలకు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా కేంద్ర ప్రభుత్వంలో కూడా బండి సంజయ్ కేంద్ర మంత్రిగా, ధర్మపురి అరవింద్ నిజామాబాద్ ఎంపీగా కొనసాగుతున్నారని అన్నారు.కావున, భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబిసి అధ్యక్షుడు అలాగే రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ ఉన్నారని,అందరి సహకారంతో మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణలో వెనకబడి ఉండటం వలన వీరు సమిష్టిగా కృషిచేసి మున్నూరు కాపులను ఒక తాటిపై నడిపించి ఆర్థికంగా రాజకీయంగా బలం చేకూరుస్తారని కమిటీ ఆకాంక్షించింది. మున్నూరు కాపు కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని నియమించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఐదు కోట్ల నిధులను కేటాయించాలని, డిమాండ్ చేస్తూ జరుగుతున్న మౌనవ్రతం హక్కులు సాధించే వరకు నిరంతరం కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య ప్రకటించినట్లు జెవిఆర్ తెలిపారు.యావత్ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల మౌనవ్రతం పెద్ద ఎత్తున జరిగిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా తెలంగాణ నలుమూలల ఉద్యమ బాట విస్తరించి వాడవాడల మున్నూరు కాపు కుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హక్కుల సాధన కోసం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పిలుపుమేరకు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరూ మున్నూరు కాపు సోదరులు పాల్గొని, విజయవంతం చేయాలని కొండ దేవయ్య,జల్లేపల్లి వెంకటేశ్వర్ రావు, ఆర్ వి మహేందర్ విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి తాము కృషి చేస్తామని తెలిపారు.ఒకే కులం ఒకే సంఘం పేరుతో ఏర్పాటైన తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్లను సాధించాలని సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కొండ దేవయ్య అమెరికాలో ఉన్నప్పుడు ఆయన ఆదేశాల మేరకు చేపట్టిన మౌన దీక్ష కార్యక్రమం విజయవంతమైందని అన్నారు.మౌన దీక్షలో లక్షలాదిగా మున్నూరు కాపు కుల బంధువులు పాల్గొనడం విశేషం అన్నారు. రాష్ట్రం నలుమూలల పరిధిలోని మౌన దీక్ష కార్యక్రమం విజయవంతం అయ్యిందని, ఆడపడుచులకు మున్నూరు కాపు కుల బంధువులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు. మున్నూరు కాపు కులస్తుల అందరిలో చైతన్యము,ఐక్యత రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్పోరేషన్ సాధించుకొన్నాం కాని, కార్పోరేషన్ ఫండ్ మూడు వేల కోట్లు సాధించడమే మన ప్రదాన డిమాండ్ అని కొండ దేవయ్య, జల్లేపల్లి వెంకటేశ్వర్ రావు,ఆర్ వి మహేందర్ అన్నారు. తమ కులస్తులను కూడా కాదని,కాంగ్రెస్ పార్టీకి తాము ఓటు వేసి అధికారంలోకి తెచ్చామని,రాష్ట్రంలో 25% మున్నూరు కాపు కులస్తులు ఉన్నారని, ఆ ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గమనించాలని కోరారు.మున్నూరు కాపు కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని ఎందుకు నియమించలేదని వారు ప్రశ్నించారు. మంత్రివర్గంలో మున్నూరు కాపులకు ఎందుకు ప్రాతినిధ్యం వహించలేదని నిలదీశారు.ఎంపీ, ఎమ్మెల్యేల ఎన్నికలలో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యమే లేకుండా పోయిందని రాజకీయంగా అనగదొక్కాలని కొందరు అదే పనిగా ప్రయత్నిస్తున్నారని కొండ దేవయ్య, జల్లేపల్లి వెంకటేశ్వర్ రావు,ఆర్ వి మహేందర్ ఆరోపించారు.ఇంకా రాష్ట ప్రభుత్వంలొ మన జనాభా ప్రతి ప్రాధికన మన వాటా 2 మంత్రి పదవులు,5 కార్పోరేషన్ పదవులు ఇంకా ఒక ఎంఎల్ సి మన వాటా ప్రకారముగా మన కాపు మున్నూరు కాపుల వాటాగా ఇవ్వాలని కోరారు. తెలంగాణ లొ 60 లక్షల మున్నూరు కాపులు ఉన్నారని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి చేసినం కాబట్టి ప్రధాన డిమాండ్స్ అమలు చేయాలని,ప్రభుత్వం తమ డిమాండ్స్ నెరవేర్చనందున తెలంగాణ రాష్టవాప్తంగా జిల్లా వాప్తంగా,ప్రతి నియోజకవర్గములో ఉద్యమ బాటను ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు.రాష్ట ప్రభుత్వం ద్వారా కార్పోరేషన్ ఫండ్స్ ప్రతి సంవత్సరం మూడు వేల కోట్లు నిధులు ఇవ్వాలని, మన పిల్లల కోసం బాల బాలికల హాస్టల్ భవనం నిధులు, కోకాపేట ఆత్మ గౌరవ భవనం నిర్మాణం నిధులు,రాష్ట ప్రభుత్వంలో మన వాటా నామినేట్ పదవులు మన హక్కుల సాధన కోసం మున్నూరు కాపు సంఘ తెలంగాణ రాష్ట అధ్యక్షలు అలాగే
అల్ ఇండియా భారతీయ కాపు ఐక్య వేదిక జాతీయ అధ్యక్షలు రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అమెరికానుండి ఇచ్చిన పిలుపు మేరకు మున్నూరు కాపు సోదరులందరూ మౌన దీక్షలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్య బాటలో జిల్లా ఆధ్యక్ష, రాష్ట,మండల,గ్రామ స్థాయి సంఘాల కమిటీ సభ్యులందరికీ, ఇంటిలొ నుండి కూడా ప్రతి కుటుంబ సభ్యులు మౌన పోరాట దిక్షలో పాల్గొన్న కుల బాందవ్యులు అందరికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. మున్నూరు కాపులకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని కొండ దేవయ్య,జల్లేపల్లి వెంకటేశ్వర్ రావు,ఆర్ వి.మహేందర్ హెచ్చరించారు.

## అన్న వరక్షేత్రం దేవాలయ వేలంపాటలో లడ్డును చేజెక్కించుకున్న చైర్మన్ ఊర నరసింహ గుప్త..



ప్రజావినికిడి,దిల్ సుఖ్ నగర్:
దిల్ సుఖ్ నగర్ గడ్డి అన్నవరక్షేత్రం దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సోమవారం నిమజ్జనానికి బయలుదేరే ముందు వినాయక లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గడ్డి అన్నవర క్షేత్ర దేవాలయ చైర్మన్ ఊర నరసింహ గుప్త వేలంపాటలో 11,116 రూపాయలకు వినాయక లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సలహాదారు చకిలం రమణయ్య మాట్లాడుతూ,ఈ గడ్డిఅన్నవర క్షేత్ర దేవాలయంలో నిత్యం సామూహిక పూజలు చేసుకోవడం వలన, భక్తులకు సిరిసంపదలు కలుగుతాయని ఆయన తెలిపారు.ఈ వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని లడ్డూను కైవసం చేసుకున్న దేవాలయ చైర్మన్ ఊర నరసింహ గుప్తకు దేవాలయ కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు.గడ్డి అన్నవర క్షేత్ర దేవాలయ చైర్మన్ వినాయక లడ్డు గ్రహీత ఊర నరసింహ గుప్తా మాట్లాడుతూ,ఈ సంవత్సరం వినాయక చవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించామని వారు తెలిపారు.ఈ సంవత్సరం వినాయకుని లడ్డూ వేలం పాటలో లడ్డును తాను కైవసం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# చెల్లని నాణేలు దానం,గాంధీ..!

### మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..
### హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి సంజయ్ కెపి వివేకానంద తో కలిసి మీడియా సమావేశం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
చెల్లని రూపాయి నాణేనికి రెండువైపులా బొమ్మలు ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్ అని వచ్చే ఉప ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి,డాక్టర్ సంజయ్ లతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వం బయటపడిందని రాష్ట్రంలో తొమ్మిది నెలలుగా శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కాంగ్రెస్‌లో ప్రకంపణలు మొదలయ్యాయని చెప్పారు.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అరికెపూడి గాంధీని రెచ్చగొట్టి కౌశిక్ ఇంటిపై దాడికి పురిగొల్పారన్నారు. వర్షాలతో నష్టపోయిన ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలు పర్యటించారని,ఈ సందర్భంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన రావడం చూసి రేవంత్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు.కౌశిక్ రెడ్డి పై దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని ఈ సందర్భంగా ఈ మీడియా సమావేశంలో పేర్కొన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గాలికి గెలిచారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు.
వచ్చేఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ రావడం ఖాయమని అన్నారు.తమ పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ దానం నాగేందర్ లు చిత్తుగా ఓడిపోక తప్పదని రెండు నియోజకవర్గాల్లో పరువు పోగొట్టుకోవడం ఖాయమని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పేరిట పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారంటూ విమర్శించారు.

## రెండవసారి విఘ్నేశ్వరుని లడ్డును కైవసం చేసుకున్న బండి సురేందర్..

ప్రజావినికిడి,(శంషాబాద్):



సాతంరాయి లో లడ్డు వేలం పాటలో బండి సురేందర్ రెండవసారి కూడావిగ్నేశ్వరుని చేతిలోని(1,21,000) ఒక లక్ష ఇరవై ఒక్క వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు.
ఈ సందర్భంగా బండిసురేందర్ మాట్లాడుతూ,తొమ్మిది రోజులుగా వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ,వినాయక మండపం వద్దనిత్యం సామూహిక పూజలు చేసుకోవడం వలన,భక్తులకు సిరిసంపదలు కలుగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత దయానంద్, బద్రునాయక్,గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి జల్లపల్లి నరేందర్, జంగయ్య,పి.యాదయ్య, భవాని మల్లేష్,జగదీష్, మహేష్,మల్లేష్, కమిటీ సభ్యులు రాజు,రమేష్,సాయి యాదవ్,కిరణ్, మహేందర్, ప్రభాకర్, ప్రవీణ్,శివ,అశోక్, ప్రశాంత్,రామ్ గ్రామ ప్రజలు తదితరులు ఈ లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు.


## పట్టణ సీఐ విజయ్ కుమార్ సన్మానించిన గాంధీనగర్ వాసులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణ సిఐ విజయకుమార్ మహిళా ఎస్సై సుశీలను గాంధీనగర్ కాలనీకి చెందిన చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండలి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా కాలనీవాసులు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భక్త ప్రవక్తులతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పట్టణ సిఐ విజయకుమార్ తదితరులు వీక్షించారు ఈ సందర్భంగా కాలనీవాసులు వారిని శాలువాలతో సన్మానించినట్లు మాజీ వార్డు సభ్యులు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలాపూర్ మహా గణనాథుడిని సేవలో

### పార్లమెంట్ సభ్యులు డి.కె. అరుణమ్మ శ్రీరాములు అందెల..



ప్రజావినికిడి,(బాలాపూర్):
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ మహా గణనాథుడిని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు, జెపిసి కమిటీ మెంబర్ శ్రీమతి డి కె అరుణమ్మ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ, నవరాత్రులు పూజలు అందుకున్న మహాగణాధుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి అరుణమ్మ గారికి ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి బడంగ్ పేట్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వెంకటేష్, కొంతం సంపత్ రెడ్డి,సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,జోరాల ప్రభాకర్,గుండె నాగార్జున,రావుల మల్లేష్,దొడ్డి శ్రీశైలం, రేసు నర్సింహారెడ్డి, గుండె గణేష్ బాబు, గడ్డం మధు, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

